# BLOOD DONATION

Our college NSS unit organized blood donation camp in association with Andhra hospitals on 25-09-2023 at our college. Camp commenced at 9 a.m. 119 students and some staff members donated blood.NSS volunteers participated in the programme. Hospital doctor and staff supervised the camp. They appreciated the spirit of our students and motivated them to show the same in the future programme. Chairmen, Director, Principal, and other staff members attended the camp.






**ఈనాడు**
epaper.eenadu.net

## విద్యార్థుల రక్తదానం

**గన్నవరం గ్రామీణం:** ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం రక్తదానం నిర్వహించారు. ఆంధ్ర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సుమారు 119 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రిన్సిపల్ ప్రసాద్, డైరెక్టర్ రాజశేఖర్ రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ పర్యవేక్షణాధికారి డా. శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

Date : 26/09/2023
EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 04

**సాక్షి**

## 119 మంది విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**ఉంగుటూరు:** ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వరంలా భావించాలని ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అపోహలు వీడీ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నావారికి రక్తదానం చేసీ ప్రాణదాతలు కావాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో 119 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అచ్యుత్‌బాబు, ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.శ్రీహరిబాబు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

26/09/2023 | Vijayawada(Penamaluru) | Page : 11
Source : https://epaper.sakshi.com/

# రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి: ప్రిన్సిపాల్ జి వి కె ఎస్ వి ప్రసాద్

### ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో 119 మంది విద్యార్థులు రక్తదానం






**ఉంగుటూరు, ఉదయతార :** ఉంగుటూరు మండలం , తేలప్రోలు గ్రామం లోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆద్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరంను ఆంధ్ర లయన్స్ క్లబ్ సెంటర్ ఆంధ్ర హాస్పిటల్ నేతృత్వంలో నిర్వహించారు .కళాశాలకు చెందిన 119 మంది విద్యార్థులు ,అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రాజశేఖరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయటం ద్వారా ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారిని రక్షించటం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది తమ కళాశాలలో రక్తదాన శిబిరంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ రక్తం లేక ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయటం వలన వారి ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.అనంతరం తన రక్తం కూడా ఓ ప్రాణాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రిన్సిపాల్ ప్రసాద్ రక్తదానం చేశారు. ఈ శిబిరంలో వైద్యులు డా అచ్యుత్ బాబు ఆంధ్ర హాస్పటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా వి శ్రీహరిబాబు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు.

ABN ఆంధ్రజ్యోతి

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## ● ఉషారామా డైరెక్టర్ రాజశేఖరరావు

**ఉంగుటూరు:** రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టేనని, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటివారికి రక్తదానం వల్ల వారి ప్రాణాలను కాపాడినవారమవుతామని ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ కె.రాజశేఖరరావు అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ఆంధ్ర లయన్స్ బ్లడ్‌సెంటర్ (ఆంధ్ర హాస్పిటల్స్) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాజశేఖరరావు ప్రారంభించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం అంటే మరొకరికి ప్రాణం పోయడమేనన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 119 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఆంధ్ర హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ అచ్యుత్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు పర్యవేక్షించారు.

# జీవితంలో ఓక్కసారైనా రక్తదానం చేయ్యండీ

## డైరెక్టర్ డా. రాజశేఖర్ పిలుపు



గన్నవరం ,సెప్టెంబర్ 25 ప్రభ న్యూస్
జీవితంలో ప్రతి ఓక్కరూ కనీసంగా ఓక్కసారైనా రక్తదానం చేయాలని ఉషారామ కాలేజ్ డైరెక్టర్ డా. రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రక్తదానం అనేది జీవితంలో ఓక వరం అని ,ఎదుట వ్యక్తులు ఆపదలో ,ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి నీ రక్తం ఇవ్వడం ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని నమ్మి రక్తం ఇవ్వాలని సూచించారు .ప్రిన్సిపాల్ డా ప్రసాద్ మాట్లాడుతూ ఈరక్తదాన శిబిరంలో119మంది ముందుకు రావడం అభినంధనీయమన్నారు.పొగ్రామ్స్ ఆఫీసర్ డా శ్రీహరిబాబు ,వైద్యులు డా అచ్చుత్యరావు తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రప్రభ

# ఉషారామలో రక్తదాన శిబిరం




**ఉంగుటూరు,సెప్టెంబరు 25( ప్రభన్యూస్):** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో రక్తదాన శిభిరం జరిగింది. ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం,విజయవాడ ఆంధ్ర లయన్స్ బ్లడ్ సెంటర్(ఆంధ్రాహస్పిటల్) సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిభిరంలో విద్యార్థులు, అధ్యాపకులు,ప్రిన్సిపాల్ మొత్తం 119మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజశేఖరరావు మాట్లాడుతూ అపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల వారి ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. రక్తదానం చేయడం ఒక వరంలా భావించాలని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం ఇవ్వడం ఎంతో అవసరం అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయనే అపోహాలు నమ్మొద్దని,అపదలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను నిలబెట్టాలన్నారు. రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అచ్యుత్ బాబు,సిబ్బంది,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.